# 36వ జాతీయ స్థాయి బాలికల ఆట్యా పాత్య పోటీలకు ఎంపిక...

### ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంబీర్ పూర్, గౌతం పాఠశాల విద్యార్థులు...



కోరుట్ల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) పంజాబ్ యూనివర్సిటీ చండీగఢ్ లో నిర్వహిస్తున్న 36వ జాతీయ స్థాయి బాల బాలికల ఆట్యా పాత్య పోటీలకు ఎంపికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్ పి హెచ్ ఎస్) గంభీర్పూర్ పాఠశాలకు చెందిన మ్యాకల వర్షిత్ మెట్టు.గీతాంజలి గౌతమ్ ఉన్నత పాఠశాల కోరుట్ల కు చెందిన టి భరత్ హేమ యజ్ఞప్రియ లను అభినందించిన జగిత్యాల జిల్లా ఆట్యా పాత్య ప్రెసిడెంట్ వాసం నవీన్ కుమార్ సెక్రటరీ కొక్కుల.రాజేష్ కథలాపూర్ మండల ఎస్ జి ఎఫ్ కన్వీనర్ గౌటి రవీందర్ గంభీర్పూర్ హై స్కూల్ పిడి వాసాల రాజు గౌతమ్ హై స్కూల్ పిఈటి బి వేణుగోపాల్ కోరుట్ల స్పోర్ట్స్ క్లబ్ మెంబెర్స్ అభినందలు తెలియజేశారు

# మోచి సంఘం బలోపేతానికి కృషి చేస్తా...

### మోచి సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఓటారికారి లింగం

కోరుట్ల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ మోచి సంఘం నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక ఆదివారం చేపట్టారు ఈ సందర్భంగా ఆదివారం మోచి సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు అధ్యక్షులుగా ఓటరికారి లింగం ఉపాధ్యక్షులుగా కొండ్లేపు సాయికృష్ణ ప్రధాన కార్యదర్శిగా కొండ్లేపు రాజేంద్ర ప్రసాద్ కోశాధికారిగా రాచర్ల ప్రసాద్ లతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన మోచి సంఘం అధ్యక్షులు



ఓటారికారి లింగం మాట్లాడుతూ సంఘం అభివృద్ధి సంఘ బలోపేతానికి మరింత కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వాహకులు నారాయణ ఆంజనేయులు సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సోనియా గాంధీ 79 జన్మదిన వేడుకలు...



మెట్ పల్లి డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ 79 వ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ ప్రముఖ న్యాయవాది టిపిసిసి నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి మిఠాయిల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈసందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ పక్షాన భారతదేశంలో బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు కొనియాడారు భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారం వస్తే ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టణ మైనారిటీ సెంట్రల్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎస్ కె వకీల్ పట్టణ మాజీ అధ్యక్షులు ఖమ్మం నాగరాజు కరీంనగర్ పంచాయతీ సెక్రటరీ అసోసియేషన్ మాజీ అ తూర్పు లక్ష్మయ్య రైతు నాయకులు కొమిరెడ్డి నడిపి లింగారెడ్డి ఎన్ ఎస్ యు ఐ పట్టణ నాయకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు

# త్యాగశీలి సోనియాగాంధీ...

### సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు

కోరుట్ల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ అగ్రనేత మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ గొప్ప త్యాగశీలి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు మంగళవారం సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన



సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ చేసి జన్మదిన వేడుకలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు ఈసందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ యూపీఏ పార్లమెంటరీ పార్టీ సోనియా గాంధీని నాయకురాలిగా ఎన్నుకున్నప్పటికీ భారతదేశ ప్రధానమంత్రి అయ్యే ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఉ పాధ్యక్షులు నయీమ్ మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్ మాజీ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం సోగ్రాబి సంఘ లింగం ఏతిరాజం నర్సయ్య శ్రీరాముల అమరేందర్ తెద్దు విజయ్ ఎడ్ల రమేష్ కటుకం దివాకర్ చిట్యాల లక్ష్మీనారాయణ వాసిడ్ ముజ్బిత్ రహీం బన్న రాజేష్ దశరథం కాశిరెడ్డి వెంకటరెడ్డి రియాజ్ సోగ్రాబీ యాటం అరుణ్ ముత్యాల గంగాధర్ నజ్జు వసీం రషీద్ పెండెం రమేష్ సదుల వెంకటస్వామి కిరణ్ శ్రీను జిందం లక్ష్మీనారాయణ రంగు సత్యనారాయణ నేమూరి భూమయ్య రమేష్ రిజ్వాన్ లక్ష్మణ్ కిరణ్ సమీద్ తదితరులు పాల్గొన్నారు

# స్వర్ణ ప్రాశనకు రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ...

- స్వర్ణప్రాశన వల్ల అనేక ప్రయోజనాలు..
- స్వర్ణప్రాశన పిల్లలకు అమృతంలా పని చేస్తుంది...
- డాక్టర్ గంప లక్ష్మీ డాక్టర్ నరేష్

కోరుట్ల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ టీచర్స్ క్లబ్ రోడ్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ దగ్గర గల కోరుట్ల దేవా ఆయుర్వేదిక్ హెల్త్ కేర్ సెంటర్ లోనే కాకుండా ఇప్పుడు జగిత్యాలలో కూడా స్వర్ణప్రాశన సెంటర్ ను ప్రారంభించినట్లు డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ తెలిపారు స్వర్ణప్రాశన శిబిరాన్ని ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున నిర్వహిస్తుంటారు ఈ స్వర్ణప్రాశన చుక్కలను పుట్టిన మొదటి నెల నుండి 16 సంవత్సరాల పిల్లల వరకు ఉపయోగించవచ్చునని తెలిపారు స్వర్ణప్రాశన వల్ల మేధస్సు జ్ఞాపకశక్తి గ్రహించే శక్తి మెరుగుపరుస్తుందని శారీరక బలం సత్తువతను పెంచుతుంది రోగ నిరోధక శక్తి పెరుగుదలను పెంచుతోందని శరీర కణజాలాలను పునరుజింప చేస్తుందని తరచుగా వచ్చే ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తుందని వెచ్చదనం జీర్ణక్రియ ఆకలి ప్రోత్సహిస్తుందని ఇట్టి స్వర్ణప్రాశన శిబిరాన్ని మంగళవారం నిర్వహించగా కోరుట్ల పట్టణ పరిసర ప్రాంతాల నుండి సుమారు 200 మంది చిన్నారులు విచ్చేసి ఇట్టి స్వర్ణప్రాశన శిబిరాన్ని వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు తరచూ వచ్చే దగ్గు జలుబు బారిన పడటం జీర్ణక్రియ అస్వస్థతలు ఇమ్యూనిటీ తగ్గడం ఆకలి మందగించి సరిగా ఆహారం తీసుకోకపోవడం జ్ఞాపకశక్తి మందగించడం మానసిక శారీరక ఎదుగుదల లేకపోవడం లాంటి పిల్లలకు స్వర్ణప్రాశన అమృతంలా పని చేస్తుందని డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలిపారు ఈ స్వర్ణప్రాశన చుక్కలను ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున వేయడం జరుగుతుందని కావున స్వర్ణప్రాశన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలియజేశారు స్వర్ణ ప్రాశన వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని గతంలో పూర్వీకులు దీనిని ఉపయోగించే వాళ్ళని ప్రస్తుతం డాక్టర్ ప్రభాకర్ ఆదేశాల మేరకు మళ్ళీ ఇట్టి స్వర్ణ ప్రాశన కార్యక్రమాన్ని కోరుట్ల పట్టణంలో చేపట్టి చిన్నారులను ఆరోగ్యవంతులుగా చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు కావున కోరుట్ల జగిత్యాల పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు





ఇట్టి సదావకాశాన్ని వినియోగించుకోవాలని మీ యొక్క పిల్లలకు తరచూ వచ్చే దగ్గు జలుబు లాంటి వాటి నుండి ఉపశయనం పొందడమే కాకుండా అనేక ఆరోగ్య సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కాబట్టి ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు స్వర్ణప్రాశన చుక్కలు వేయించి ఆరోగ్యవంతమైన జీవితాన్ని పిల్లలకు అందిస్తారని ఆశిస్తున్నట్లు డాక్టర్ గంప లక్ష్మీ నరేష్ లు తెలిపారు

# సోనియాగాంధీ జన్మదిన వేడుకలు...

### కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ నేతలు...

### సోనియా జన్మదిన వేడుకల్లో జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు ఎట్టి వేడుకలకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ అన్నగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ఆమెను నిజమైన ఛాంపిన అని కొనియాడారు ప్రజా జీవితంలో గాంధీ చేసిన కృషి లక్షలాదిమందికి స్ఫూర్తినిచ్చిందన్నారు అత్యధిక కాలం కాంగ్రెస్ అధ్యక్షురాలుగా పని చేసిన సోనియాగాంధీ రాజ్యసభ సభ్యురాలు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్పర్సన్ గా కొనసాగుతున్నారని ప్రజాజీవితంలో ఆమె చేసిన సహకారం ఎంతో మందికి స్ఫూర్తినిచ్చిందన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియా గాంధీ అని తెలిపారు ప్రత్యేక రాష్ట్ర హామీని నిలబెట్టుకున్న నాయకురాలు సోనియాగాంధీ అని కొనియాడారు దేశం కోసం త్యాగాలు చేసిన కుటుంబానికి చెందిన వారిని నిబద్ధత కలిగిన నాయకురాలు అన్నారు దేశ ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా దేశ గీతాన్ని దృష్టిలో పెట్టుకొని డాక్టర్ మన్మోహన్ సింగ్ ను ప్రధానమంత్రిగా చేశారని గుర్తు చేశారు సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ ఉండేది కాదని అన్నారు మహిళల సాధికారిక సామాజిక న్యాయం సమ్మిళిత వృద్ధికి ఆమె దృష్టి అట్టడుగు ప్రజల అభ్యున్నతికి భారతదేశ సంక్షేమ రాజ్యాన్ని బలోపేతం చేయడానికి దారి తీసిందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా యూపీఏ చైర్పర్సన్ గా ఆమె సంస్కరణలు తీసుకురావడంలో కీలకపాత్ర పోషించాలని ఎన్జీఎన్ఆర్ఈజీఏ ఆహార హక్కు నుండి విద్యా హక్కు సమాచార హక్కు వరకు ఈ మైలురాయి చట్టాలు భారతదేశ రాజకీయ సామాజిక ఆర్థిక దృశ్యాన్ని పునర్నించాయన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గోపాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్





మాజీ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం జిందం లక్ష్మీనారాయణ సదుల వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘ లింగం రమేష్ ముత్యాల గంగాధర్ వాసిద్ కిరణ్ నేమూరు భూమయ్య వసీం శ్రీరాముల అమరేందర్ సోగ్రాభి లక్ష్మణ్ యూత్ కాంగ్రెస్ నాయకులు రిజ్వాన్ పాషా కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పైడిమడుగు ఎన్నికల ప్రచారంలో జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఇట్టి ప్రచారానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రజల అభివృద్ధి



సిలిండర్ రైతు రుణమాఫీ రైతుబంధు వంటి పథకాలను అమలు చేస్తూనే నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందని ఇంకా ఎవరైనా అర్హులైన వారు మిగిలి ఉంటే వారికి కూడా తప్పకుండా ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తామని అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు

సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామన్నారు గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 ఉచిత విద్యుత్ 500 రూపాయలకే చేస్తామన్నారు ఇట్టి ప్రచార కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్ వాసిద్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు గ్రామ సర్పంచ్ అభ్యర్థి గ్రామ ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులకు భూమి పూజ...

### ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 21వ వార్డులో 15 లక్షల రూపాయలతో చేపడుతున్న సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి 4వ వార్డులో చెరువు కట్ట పోచమ్మ ఆలయం దగ్గర 4 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ సందర్భంగా వార్డు అభివృద్ధి కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య స్వగృహంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ని శాలువా తో సత్కరించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల మున్సిపల్ అధికారులు ప్రజలు ఇంటి నిర్మాణాలు వాణిజ్య సముదాయాలు నిర్మించే ముందు ముందు తరాల కోసం ఆలోచన చేయాలని వె చేపట్టారాదని కోరారు ఒక్కో చెరువు కు 3.5 కోట్ల రూపాయలతో మోతే చింత కుంట చెరువు పురుద్ధరణకు నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు తెలంగాణ్ వద్ద నూతన నీటి ట్యాంక్ లు కృషి చేస్తున్నామన్నారు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వడంతోనే నేడు రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంతో వెళ్లి ధన్యవాదాలు తెలిపారు అని



గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తోపాటు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం గోలి శ్రీనివాస్ స్థానిక మాజీ కౌన్సిలర్ అల్లే గంగసాగర్ క్యాదసు నవీన్ డిఈ ఆనంద్ ఏఈ అనిల్ నాయకులు క్యాదసు నాగయ్య బాలే శంకర్ చెట్పల్లి సుధాకర్ దుమాల రాజ్ కుమార్ టిపిబిఓ శ్రీకర్ తాజా మాజీ కౌన్సిలర్ లు కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పట్టణ వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గండి హనుమాన్ చెక్ పోస్ట్ తనిఖీ...

## అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి





మెట్ పల్లి డిసెంబర్ 09 (వుదయం విలేఖరి) సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా సరిహద్దు వద్ద ఏర్పాటు చేసిన గండి హనుమాన్ చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తునామని నగదు మద్యం ఉచిత పంపిణీ లు ఇతర ప్రలోభాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్నదని తెలిపారు ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున పోలీసులు అన్ని శాఖల సమన్వయంతో ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్‌ను కఠినంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు ఓటర్లను ప్రలోభ పెట్టే ఏ చర్యలకు కూడా ఎవరూ పాల్పడవద్దని ఎన్నికలకు సంబంధించి అక్రమంగా నగదు మద్యం లేదా వస్తువులు తరలిస్తే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు చెక్‌పోస్ట్ వద్ద సిబ్బంది ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పకడ్బందీగా తనిఖీ చేయాలని అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు అనంతరం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డితోపాటు మెట్పల్లి డివిజన్ పోలీస్ అధికారి రాములు మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ చెక్ పోస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ ఎన్నికల చివరి రోజు ప్రచారంలో బిజెపి నేతలు...



కోరుట్ల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) ఈనెల 11వ తేదీన జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో మంగళవారం చివరి రోజు సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి సంకు నరేందర్ బ్యాడ్ గుర్తుకు అత్యధిక ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించిన కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ నేతలు ఇట్టి ప్రచార కార్యక్రమంలో వెంకటాపూర్ నాయకులు విట్టల రాజేందర్ సతీష్ బ్యాగ వెంకటేష్ బండ్ల సతీష్ శంకర్ రాకేష్ వినయ్ మధు కోరుట్ల బీజేపీ నాయకులు ఇందూరు సత్యం సంకు సుధాకర్ సుధా వేణి మహేష్ మాడవేణి నరేష్ అంబల్ల సుదర్శన్ ఎర్ర రాజేందర్ చెట్లపల్లి సాగర్ గిన్నెల శ్రీకాంత్ ఓం ప్రకాష్ సాయి సంతోష్ కంతం శ్రీనివాస్ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన సురభి నవీన్ కుమార్



కోరుట్ల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం మండల భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు బట్టు జక్రయ్య మాతృమూర్తి ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గల వారి నివాసానికి వెళ్లి ఆమె మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఇట్టి పరామర్శలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అవినీతిని నిర్మూలిద్దాం... దేశాన్ని అభివృద్ధి చేద్దాం...

- ❖ అవినీతి నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి...
- ❖ 1064 టోల్ ఫ్రీ నెంబర్ తో అవినీతికి అడ్డుకట్ట...
- ❖ జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్
- ❖ అవినీతి నిరోధక వారోత్సవాలు పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ




జగిత్యాల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు మంగళవారం కలెక్టరేట్ ఛాంబర్ లో జిల్లా సుపరిండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తో కలిసి అవినీతి నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకొని విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులు అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ బాధ్యతతో వ్యవహరించాలన్నారు ఉద్యోగస్తులు నిబద్ధతతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పిలుపునిచ్చారు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు రద్దీ ప్రాంతాల్లో వీటిని అంటించి ప్రజల్ని చైతన్య వంతం చేయాలని సూచించారు ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలను ఎవరైనా లంచం ఇవ్వమని వేధిస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ప్రభుత్వ అధికారులతో పని చేయించుకోవడం ప్రజల హక్కు ఆ హక్కును లంచంతో కొనవద్దని ఎట్టి పరిస్థితుల్లో ఎవరికి ఏ పని కోసం ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రజలకు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత బి రాజ గౌడ్ ఆర్డీఓ మధు సూదన్ విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కొమ్మ కోట్లకు రిమాండ్



విజయవాడడి౼డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) దళిత యువకుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో లొంగిపోయిన నిందితుడు కొమ్మా కోటేశ్వరరావు ఎలియాస్ కొమ్మా కోట్లుకు ఎస్సీ, ఎస్టీ కేసులను విచారించే కోర్టు ఈనెల 15 వరకు రిమాండ్ విధించింది. నిందితుడిని నెల్లూరు జైలుకు తరలించాలని ఆదేశించింది. గత కొంతకాలంగా అజ్ఞాతంలో ఉన్న కొమ్మా కోట్లు ఈ రోజు విజయవాడ పటమట పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయిన విషయం తెలిసిందే.తెదేపా కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదుదారుగా ఉన్న సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి హైదరాబాద్‌కు తరలించడం, అక్కడినుంచి విజయవాడకు వ్యవహరించినట్లు సమాచారం. ఈ కేసును ఉపసంహరించుకోవాలంటూ సత్యవర్ధన్‌పై వంశీ అనుచరులు తీవ్రంగా ఒత్తిడి తెచ్చి నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఏ1గా వల్లభనేని వంశీ, ఏ2గా కొమ్మా కోట్లు ఉన్నారు.

# లేడీస్ పర్సు గుర్తుకు ఓటేసి సర్పంచ్ అభ్యర్థి రామకృష్ణను గెలిపించండి...

## కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి రామకృష్ణ లేడీస్ పర్స్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా అయిలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రచార పాదయాత్రలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే అధిక నిధులు మంజూరు చేసి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు ఎంత మెజార్టీతో గెలిపిస్తే అన్ని నిధులు గ్రామానికి వెచ్చిస్తామన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ రైతుబంధు రైతు బీమా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందని ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా చేపట్టాలని సూచించారు ఇంకా ఎవరైనా అర్హులు ఇందిరమ్మ ఇండ్లు రానివారు ఉంటే వారికి కూడా త్వరలోనే మంజూరు చేస్తామన్నారు ఇట్టి ప్రచార కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ స్థానిక సర్పంచ్ అభ్యర్థి రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్తల గెలుపే తన గెలుపు అంటూ ప్రచారం...

## సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో సురభి నవీన్ కుమార్



కోరుట్ల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల చివరి రోజు ప్రచారంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ పాల్గొని భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సురభి నవీన్ కుమార్ మాట్లాడుతూ కార్యకర్తల గెలుపే తన గెలుపు అంటూ ప్రచారం నిర్వహించారు ఇట్టి ప్రచార కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అభ్యర్థులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి...


## జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఎన్నికల నిర్వహణపై అధికారులతో సమీక్ష...



జగిత్యాల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు ర్యాండమైజేషన్ విధానంలో ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఈ ప్రక్రియ నిర్వహించారు అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ బి రాజ గౌడ్ ఎలక్షన్ అబ్జర్వర్లు జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వారీగా రాండమైజేషన్లో పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు ర్యాండమైజేషన్ లో పోలింగ్ అధికారులు1406 (పీవో ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ) ఇతర పోలింగ్ అధికారులు 2005 (ఓపివో )లను మొదటి విడత కొరకు కేటాయించినట్లు తెలిపారు నియమించిన ఎన్నికల సిబ్బంది ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే మండలాల్లో బ్యాలెట్ బాక్సులు పోస్టల్ బ్యాలెట్ల తరలింపు ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లను జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్ జిల్లా కలెక్టర్ కు వివరించారు

# సర్పంచ్ గా ముక్కెర నర్సు ను గెలిపించండి..

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు



కోరుట్ల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) ఈనెల 11వ తేదీన జరిగే గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు ముక్కెర నర్సు లింబాద్రి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు కోరారు అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని గ్రామాలు అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను గెలిపించడం వలన అభివృద్ధి సాధ్యమవుతుందని కృష్ణారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఇట్టి ఎన్నికల ప్రచారంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం గ్రామ సర్పంచ్ అభ్యర్థి ముక్కెర నర్సు లింబాద్రి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి పడిపూజ



కోరుట్ల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శ నగర్ కు చెందిన కటుకం శివకుమార్ కటుకం అద్వైత సిరి ఇంట్లో పడిపూజ కార్యక్రమం వైదిక నిర్వహణలో ఎంత వైభవంగా నిర్వహించారు ఇట్టి పడిపూజ కార్యక్రమంలో గురు స్వాములు దగ్గుల నర్సయ్య నల్ల రతన్ తోట రాజు గెల్ల శ్రీనివాస్ పిన్నంశెట్టి శ్రీనివాస్ వంగ శ్రీధర్ వేగ్యారపు శ్రీధర్ చలిగంటి వినోద్ అయ్యప్ప దీక్ష స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అయ్యప్ప పడిపూజ...



కోరుట్ల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఝాన్సీరోడ్ లో ఎక్కల్ దేవి అమర్నాథ్ కుమారుడు కన్నె స్వామి నిహాల్ పట్టణ పురోహితులు బ్రహ్మన్నగారి శంకర్ శర్మ వైదిక నిర్వహణలో గురుస్వామి గట్ల ఆనంద్ ఆధ్వర్యంలో పడి పూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు ముందుగా అయ్యప్ప మిగితా దేవతా చిత్ర పటాలు విగ్రహాలను ఉరెగింపుగా తీసుకొని అరటి ఆకులతో అలంకరించిన మంటపంలో ప్రతిష్టించి దేవతా విగ్రహాలకు ఫల పంచామృత అభిషేకాలు వైభవంగా నిర్వహించారు అయ్యప్ప స్వాముల భజన కీర్తనలతో పేట తుల్లి ఆటలతో పూజ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది ఈ కార్యక్రమంలో స్వాములు పి శ్రీనివాస్ జి శ్రీనివాస్ రాము రాహుల్ శ్యామ్ అయ్యప్ప దీక్ష స్వాములు భక్తులు పాల్గొన్నారు

# సర్పంచ్ గా వంశీని గెలిపించండి...

## ప్రచారం నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వంశీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం ప్రచారం నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని అలాగే రేషన్ దుకాణాల ద్వారా దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు గత పది సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న పేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రెసిడెంట్ పత్రాల ద్వారా ఇంటి నిర్మాణాలు చేపట్టుకొని కళా సహకారం చేసుకుంటున్నారని కావున కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వంశీని ఈనెల 11వ తేదీన జరిగే ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంత మెజార్టీతో గెలిపిస్తే అన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి సర్పంచ్ అభ్యర్థి వంశీ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు...

## రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ రాణి కుముదిని

## పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్







జగిత్యాల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ రాణి కుముదిని అన్నారు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ రాణి కుముదిని జిల్లా కలెక్టర్లు జిల్లా ఎస్పీ లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ సాధారణ ఎన్నికల పరిశీలకులు జి రమేష్ వ్యయ పరిశీలకులు ఏం మనోహర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ లతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు మొదటి విడత గ్రామపంచాయితీ ఎన్నికలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పూర్తి అధికారులు సమన్వయంతో విజయవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు ఎన్నికల సామాగ్రి పంపిణీ కొరకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు ఎన్నికల సామాగ్రి పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించాలన్నారు ఎన్నికలను పారదర్శకంగా ప్రశాంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని తెలిపారు పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి రెండు వందల మీటర్ల పరిధిలో అనధికార వ్యక్తులు ఉండకుండా చూడాలన్నారు సర్పంచ్ ఉప సర్పంచ్ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలన్నారు అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎన్నికల ఏర్పాట్ల సంసిద్ధత గురించి అడిగి తెలుసుకున్నారు ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్ జిల్లా నోడల్ అధికారులు బి నరేష్ పి నరేష్ భాస్కర్ ఏం శ్రీనివాస్ రాజ్ కుమార్ మదన్మోహన్ రేవంత్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సబ్బండ వర్గాల ఆకాంక్షలకు స్ఫూర్తిగా రూపు దిద్దుకున్న తెలంగాణ తల్లి ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## ప్రజల ఆత్మ గౌరవం ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు

## పెద్దపల్లి కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి) సబ్బండ వర్గాల ఆకాంక్షలకు స్ఫూర్తిగా తెలంగాణ తల్లి విగ్రహం కలెక్టరేట్ వద్ద రూపుదిద్దుకుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ డి. వేణులితో కలిసి మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, 60 ఏళ్ల ప్రజల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా డిసెంబర్ 9న అప్పటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై మొదటిసారి సానుకూల ప్రకటన చేసిందని, ఆ రోజు ప్రజల పోరాట ఫలితాలను స్మరించుకుంటూ నేడు కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉద్యమకారులను, తెలంగాణ నిపుణుల తో చర్చించి ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహానికి అధికారిక గుర్తింపు తెచ్చిందని, రాష్ట్ర సచివాలయం తో పాటు ప్రతి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాలు ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం సంప్రదాయాల సంస్కృతి, పోరాట స్ఫూర్తికి ప్రత్యేకంగా నిలిచేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని తయారు చేశామని అన్నారు. తెలంగాణ తల్లి చేతిలో ఒకవైపు కొడవలి మరోవైపు పోత్తం/జవళి సంపద సిరి సంపత్తి సూచకంగా ఉంటుందని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం పాదాల వద్ద తెలంగాణ భూభాగాన్ని సూచించే చిహ్నాలు పల్లె బతుకులు సంప్రదాయాలు జానపద సంస్కృతి ప్రతికాత్మక రూపాలు కనిపిస్తాయని తెలిపారు. తెలంగాణ తల్లి ఆకృతి, వేషధారణ, ఆభరణాలు అన్ని తెలంగాణ పల్లె మహిళల సంప్రదాయ వైభవాన్ని ప్రతిభ నుంచి రూపకల్పన చేశామని, ఈ విగ్రహం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జరిగిన దీర్ఘకాల పోరాటాన్ని ప్రజల త్యాగాలను జానపద సంస్కృతిక వారసత్వాన్ని మరింత చేసే శాశ్వత దినంగా భావించ పడుతుందని అన్నారు. పెద్దపల్లి కలెక్టరేట్‌ను సందర్శించే ప్రజలను ఆకట్టుకునేలా విగ్రహ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం జరుగుతోందని, పనుల నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా అధికారుల పర్యవేక్షణలో నిర్మాణం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిపాలన అధికారి బి. ప్రకాష్ , ఆర్ అండ్ బి ఈ ఈ బావ్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లిచే జారీ చేయనైనది.

# 1064 టోల్ ఫ్రీ నెంబర్ తో అవినీతికి అడ్డుకట్ట...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి

## అవినీతి నిరోధక వారోత్సవాలు పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, డిసెంబర్-09(వుదయం ప్రతినిధి) 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఆవరణలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి అవినీతి నిరోధక దినోత్సవం ను పురస్కరించుకొని విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. మనమంతా నిబద్ధతతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కలెక్టర్ సూచించారు. అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలను ఎవరైనా లంచం ఇవ్వమని వేధిస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, ప్రభుత్వ అధికారులతో పని చేయించుకోవడం ప్రజల హక్కు, ఆ హక్కును లంచం తో కొనవద్దని, ఎట్టి పరిస్థితుల్లో ఎవరికి ఏ పని కోసం ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రజలకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లి చే జారీ చేయనైనది.

# స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ వివాదం

## -ఎస్సీ నుంచి క్రిస్టియన్‌గా మారిన వ్యక్తి నామినేషన్‌పై అభ్యంతరం



పెద్దపల్లి,డిసెంబర్ 09:(వుదయం ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా,ఓదెల మండలం,కొరనూరు గ్రామ సర్పంచ్ స్థానానికి సంబంధించిన రిజర్వేషన్ వివాదం తీవ్ర చర్చనీయాంశమైంది. ఎస్సీ రిజర్వేషన్ కేటాయించిన ఈ స్థానంలో ఎస్సీ మాదిగ వర్గం నుంచి క్రైస్తవ మతంలోకి మారిన వ్యక్తి ఎస్సీ సర్టిఫికెట్‌తో నామినేషన్ దాఖలు చేయడంపై గ్రామస్థుడు శంకరయ్య అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో కొరనూరు గ్రామానికి చెందిన శంకరయ్య తెలిపిన వివరాల ప్రకారం,పల్లె కనకయ్య అనే వ్యక్తి ఎస్సీ మాదిగ వర్గానికి చెందినప్పటికీ మతం మార్చుకుని క్రిస్టియన్‌గా ఉన్నారు. అయినప్పటికీ ఆయన ఎస్సీ మాదిగ సర్టిఫికెట్‌ను ఉపయోగించి సర్పంచ్ పదవికి నామినేషన్ వేశారని ఆరోపించారు. ఈ అక్రమాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ వివరాలను ఆర్డీఓ మరియు ఎంఆర్ఓ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు శంకరయ్య పేర్కొన్నారు. క్రిస్టియన్‌గా మారి ఉన్నప్పటికీ ఎస్సీ సర్టిఫికెట్‌తో పోటీకి దిగడం నిబంధనలకు తక్షణమే ఈ సర్టిఫికెట్‌ను నామినేషన్ను రద్దు చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జనం ప్రభంజనం.... బాపన్న విజయం ఖాయం

## అడవి సోమన్ పల్లిలో ఉంగరం ప్రభంజనం...

## ఐదేళ్లు సేవకుడిగా పని చేస్తా మరోసారి అవకాశం కల్పించండి



అడవి సోమన్ పల్లి సర్పంచ్ అభ్యర్థి బాపన్న ప్రచార యాత్రలో ప్రభంజనంలా జనం

మంథని: అడవి సోమన్ పల్లి గ్రామంలో జనం ప్రభంజనంలా బాపన్న వెంట ప్రచారం నిర్వహించే దృశ్యాలు విజయయాత్రను తలపిస్తున్నాయి. మంథని మండలం అడవి సోమన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి కొరారి బాపు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం ఖాయమని ప్రజలంతా చర్చించుకుంటున్నారు. ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటెయ్యండి, ఐదేళ్లు సేవకుడిగా పని చేస్తానని ఆయన తెలుపుతున్నారు. ఆయన ప్రచారానికి ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారు. ఆయన తరపున ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులు ప్రచారం చేయడం విశేషం. స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటెయ్యండి ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని అడవి సోమన్ పల్లి సర్పంచ్ అభ్యర్థి కొరారి బాపు పేర్కొన్నారు. ప్రచారంలో ఆయన గడప గడపన ప్రచారం చేస్తూ దూసుకు వెళ్తున్నారు. అడవి సోమన్ పల్లి ఎన్నికల్లో గెలుపు నాదే, ప్రజల అభివృద్ధి బాధ్యత నాది అని ఆయన హామీ ఇస్తున్నారు. ప్రజల సహకారంతో గెలవడం ఖాయమని, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు అండతో గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని ఆయన తెలుపుతున్నారు. గతంలో సర్పంచ్ గా మా సతీమణి చేసిన హయాంలో గ్రామానికి 228 ఇందిరమ్మ ఇండ్లను మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మంజూరు చేయించినట్లు గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని, మరోసారి అవకాశం కల్పిస్తే మంథని మండలంలోని అడవి సోమన్ పల్లి గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నారు.

# రచ్చపల్లి టీచరమ్మ గెలుపు ఖాయం అంటున్న గ్రామస్తులు

## ప్రజలందరికీ అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి

## ప్రతి ఇంటి ఆడబిడ్డల అందుబాటులో ఉంటా...అభివృద్ధి చేసి చూపిస్తా

## కత్తెర గుర్తుకు ఓటెయ్యండి.... సేవకురాలిగా పనిచేస్తా



మంథని: మంథని మండలం రచ్చపల్లి గ్రామ సర్పంచ్ జనగామ రత్నదీప నర్సింగరావు బరిలో ఉన్నారు. . ఒక్కసారి అవకాశం కల్పించండి ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ఆమె ప్రచారం చేస్తున్నారు. ప్రచారంలో ప్రజలంతా ఆమెకు బ్రహ్మరథం పడుతున్నారు. గడపగడపకు ప్రచారం చేస్తూ జనంతో మమేకమై ప్రభంజనంలా దూసుకువెళ్తున్నారు ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటెయ్యండి ఊరి అభివృద్ధికి కట్టుబడి ఉంటానని ఆమె తెలుపుతున్నారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు అండతో రచ్చపల్లి గ్రామాన్ని మంథని మండలంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దుతానని ఆమె హామీ ఇస్తున్నారు. గ్రామంలోని నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ముందు ఉంటానని ఆమె తెలుపుతున్నారు. .అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన పింఛన్లు మంజూరు చేయిస్తానని హామీ ఇస్తున్నారు. డ్రైనేజీ లు నిరంతరం శుభ్రం చేయించడం, నిరుపేద ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తానని అన్నారు. మరోసారి ఎన్నికల్లో అవకాశం కల్పించాలని ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ఆయన సతీమణి రత్నదీప తరపున జనగమ నర్సింగరావు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. గడపగడపకు ప్రచారం చేస్తూ ప్రజలతో మమేకమవుతు నిరుపేద ప్రజల సమస్యలు తీర్చడానికి ఎన్నికల్లోకి వచ్చానని, మరోసారి ఆశీర్వదించాలని జనగమ దంపతులు ప్రజల్ని కోరుతున్నారు. కత్తెర గుర్తుకు ఓటేయాలని అన్నివేళలా ప్రజలకు అండగా ఉంటానని ఆమె పేర్కొన్నారు. ప్రచారంలో ప్రజలతో మమేకమై ఆమె స్థానిక సమస్యల పైన అవగాహన ఉండడం కలిసొచ్చే అంశం. ఖచ్చితంగా తాను గ్రామ ప్రజలందరి సహకారంతో సర్పంచ్ గా గెలుస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ధర్మపురిలో ఘనంగా సోనియా గాంధీ జయంతి వేడుకలు




ధర్మపురి డిసెంబర్09(వుదయం విలేకరి):సోనియా గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మపురి క్యాంప్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యం లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి అని,ప్రత్యేక రాష్ట్ర హామీని నిలబె ట్టిన నాయకురాలని పేర్కొన్నారు. దేశ హితార్థం కోసం ప్రధాని పదవిని వదిలి డా. మన్మోహన్ సింగ్‌కు అవకాశం ఇచ్చిన మహనీయురాలని గుర్తుచేశారు.ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తూ,తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ద్వారా విదేశీ పెట్టుబడులు ఆకర్షిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రా న్ని అప్పుల్లో ముంచిందని, నెలకు రూ.6 వేల కోట్లు వడ్డీ భారం పడుతున్నట్లు వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 60 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చినట్టు పేర్కొన్నారు. పేదలకు రేషన్ కార్డులు ఇవ్వడం లో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫల మైందని విమర్శించారు. పేదల సంక్షేమం,మహిళల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పై విమర్శలు చేసే బీఆర్ఎస్ నేతలపై మంత్రి మండిపడి, ప్రతి సోమవారం నిధులు విడుదల చేసి ఇళ్ల నిర్మాణాన్ని ముందుకు తీసుకె ళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో వీధి కుక్కలు, కోతులు,ఆవుల సమస్య

## మున్సిపల్ కమిషనర్ కు బీజేపీ నాయకుల వినతిపత్రం

ధర్మపురి డిసెంబర్09(వుదయం విలేకరి):ధర్మపురి పట్టణంలో వీధి కుక్కలు, కోతులు, ఆవుల వల్ల ప్రజలు, భక్తులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషన ర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ధర్మపురి పుణ్యక్షేత్రం ప్రతిష్ఠకు భంగం వాటిల్లే విధంగా కుక్కలు, కోతులు విరుచుకుపడుతున్నాయని, చిన్నపిల్లలు నుంచి వృద్ధుల వరకు భయాందోళనలో జీవిస్తున్నారని తెలిపారు. పట్టణంలో కుక్కల దాడులు,రేబీస్ భయం పెరుగుతు న్నప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసు కోవడం లేదని విమర్శించారు. కుక్కలను డాగ్ షెల్టర్‌కు తరలించి నియంత్రించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో కోతులు పెచ్చరిల్లి 1వెయ్యి నుండి 2 వేల వరకు చేరాయని, ప్రత్యేక బృందాలతో తరలించాలని కోరారు. కుక్కలు,కోతుల దాడులకు గురైన వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన సదుపాయాలు,వ్యాక్సిన్లు అందు బాటులో ఉండేలా చర్యలు తీసు కోవాలని సూచించారు. రోడ్లపై తిరుగుతున్న ఆవులను యజమా నులకు అప్పగించటం, గోశాల ఏర్పాటు చేయాలని బీజేపీ నేతలు వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లి శ్రీనివాస్, బెజ్జారపు లవన్, దోనకొండ నరేష్, పల్లెర్ల సురేందర్, అప్పం మల్లేష్, సుంకు మధుసూదన్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# ధర్మపురిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 'విజయ్ దివాస్' వేడుకలు

ధర్మపురి డిసెంబర్09(వుదయం విలేకరి):ధర్మపురి పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు మంగళ వారం విజయ్ దివాస్ కార్యక్ర మాలు ఘనంగా నిర్వహించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలతో,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాలపై తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు అర్పించారు. అనంతరం మహానేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలు, రోగులకు పండ్ల పంపిణీ చేపట్టి వారి ఆరోగ్యం కుదుటపడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ డిసెంబర్ 9 న తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం అధికా రికంగా ప్రకటించిన సందర్భంగా ఈ రోజును కేసీఆర్ విజయ్ దివస్ గా పిలవడం గుర్తుచేసుకున్నారు. ఈకార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ సంగి సత్తెమ్మ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య, సీనియర్ నాయకులు ఒడ్నాల మల్లేశం, సంగి శేఖర్, పెరుమాండ్ల ఎల్లగౌడ్,మాజీ కౌన్సిలర్లు,నాయ కులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీఎంఆర్ రైస్ సరఫర గడువు లోగా పూర్తి చేయాలి ......కలెక్టర్ కోయ శ్రీ హర్షలి

సిఎంఆర్ రైస్ డెలివరీ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, డిసెంబర్-09(వుదయం ప్రతినిధి) రబీ సీజన్ కి సంబంధించి సీఎంఆర్ రైస్ సరఫరాలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి సిఎంఆర్ రైస్ డెలివరీ పై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల సంఘాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి రబీ సీజన్ కు సంబంధించి సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేసి సకాలంలో అందించాలని, సీఎంఆర్ సరఫరాలో నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని, గడువులోగా పూర్తి చేయాలని అన్నారు.జిల్లాలోని రైస్ మిల్లులలో ఎఫ్ సి ఐ నిబంధనల ప్రకారం రా రైస్, పాలిష్ రైస్ నాణ్యత లోపం వంటి సమస్యలు పరిష్కరించి ఎటువంటి సమస్యలు లేకుండా త్వరితగతిన సి.ఎం.ఆర్. ను గడువు లోగా పూర్తి చేయుటకు ఎఫ్.సి. ఐ అధికారులకు సూచించారు. రైస్ మిల్లర్లకు సంబంధించి రోజువారీగా రిజిస్టర్ నమోదు చేయాలని, గన్ని సంచుల కోతలు, నెంబర్స్ నమోదు ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, మేనేజర్ శ్రీకాంత్,ఎఫ్.సి. ఐ . డివిజనల్ మేనేజర్ రవి ప్రకాష్, మేనేజర్ ఎఫ్. సి . ఐ . క్వాలిటీ కంట్రోల్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లి చే జారీ చేయనైనది.



# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం పెద్దపల్లి

పెద్దపల్లి డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి) ఈ రోజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో ఆశా నోడల్ సూపర్వైజర్ల నెలవారీ సమీక్షా సమావేశాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వి. వాణిశ్రీ గారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ:ఆసుపత్రి ప్రసవాలను పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి ఫుల్ టర్మ్ గర్భిణీని తప్పనిసరిగా ట్రాక్ చేయాలని సూచించారు.ప్రతి గర్భిణితో కలిసి ప్రసవ ప్రణాళిక రూపొందించి, ప్రభుత్వ ఆసుపత్రులైన జీజీహెచ్ రామగుండం, డిహెచ్ పెద్దపల్లి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లు సుల్తానాబాద్, మంథని లలోనే ప్రసవం జరిగేలా అవగాహన కల్పించాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక శిక్షణ పొందిన స్టాఫ్ నర్సులు, గైనకాలజీ నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు తగ్గిపోతే సహించేది లేదని స్పష్టం చేశారు.క్షయవ్యాధి లక్షణాలు (జ్వరం, బరువు తగ్గడం, మందులకు లొంగని దగ్గు) ఉన్నవారిని తెమడ పరీక్ష మరియు అవసరమైన ఎక్స్-రే స్క్రీనింగ్ చేయించాల్సిందిగా ఆదేశించారు.ఆంటీ మైక్రోబియల్ నిరోధకత నివారణకై చేతులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరం లేని యాంటీబయోటిక్స్ వాడరాదని సూచించారు. డాక్టర్లు సూచించినట్లు మందులను పూర్తి డోసుగా తీసుకోవాలని ప్రజలకు తెలిపాలన్నారు.త్వరలో ప్రారంభమయ్యే లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపయిన్ లో లెప్రసీ కేసులను గుర్తించడానికి చర్యలు తీసుకుని, ప్రజల్లో లెప్రసీ లక్షణాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.30 ఏళ్లు పైబడిన వారందరికీ ఎన్ సి డి స్క్రీనింగ్ నిర్వహించి, వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. అధిక రక్తపోటు, మధుమేహం నిర్ధారణ అయిన వారికి డాక్టర్లు సూచించిన మందులు అందించాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. ఆర్. రాజమౌళి, డా. బి. శ్రీరాములు, డా. కె.వి. సుధాకర్ రెడ్డి, వైద్య అధికారి డా. లక్ష్మీ భవాని, ఆశా నోడల్ ఆఫీసర్ సిహెచ్.ఓ దయామని, ఆశా నోడల్ సూపర్వైజర్లు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# పెద్దపల్లి నియోజకవర్గ

## తెలంగాణ విజయ్ దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి గారు

పెద్దపల్లి డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈరోజు తెలంగాణ విజయ్ దివాస్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు లిదాసరి మనోహర్ రెడ్డి గారు ముందుగా తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం, తెలుగుతల్లి విగ్రహాలకు పూలమాలలు సమర్పించారు. తరువాత మాత %-%శిశు ఆసుపత్రిని సందర్శించిన ఆయన, అక్కడి పేషెంట్లకు పండ్లు పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ లిరెడ్డి గారు మాట్లాడుతూ"తెలంగాణ విజయ్ దివాస్ అంటే ప్రతి తెలంగాణ వాసికి గర్వకారణం. నవంబర్ 29న తెలంగాణ ఉద్యమ సారధి గౌరవ కేసీఆర్ గారు నిరాహార దీక్ష ప్రారంభించడం ద్వారా ఉద్యమం మలుపుతిప్పింది. ఆ దీక్షతో ఉక్కిరిబిక్కిరైన కేంద్ర యూపీఏ ప్రభుత్వం, కేసీఆర్ ఆరోగ్యం విషమిస్తే తెలంగాణ అగ్నిగుండం అవుతుందని గ్రహించి, డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ప్రకటించాల్సి వచ్చింది. అందుకే ప్రతి సంవత్సరం డిసెంబర్ 9ను తెలంగాణ విజయ్ దివాస్‌గా జరుపుకుంటాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్,మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్, మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజకుమార్, మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, %దీ=ా% నాయకులు సలేంద్ర రాములు, మాజీ కౌన్సిలర్, మాజీ సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు



# దొనూర్ లో కాంగ్రెస్ అభ్యర్ధి దాసరి పురుషోత్తంకు ఏకగ్రీవ తాంబూలాం

## ఏకగ్రీవంగా ఎన్నికైన పురుషోత్తం కు గ్రామవ్యాప్తంగా శుభాకాంక్షల వెల్లువ



ధర్మపురి డిసెంబర్ 09(వుదయం విలేకరి):మండలంలోని ధోనూర్ గ్రామపంచా యతీ సర్పంచ్‌గా కాంగ్రెస్ అభ్యర్థి దాసరి పురుషోత్తం ఏకగ్రీవ విజయం సాధించారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ హర్షోత్సాహం నెలకొని, గ్రామ పెద్దలు, యువత,కాంగ్రెస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలు పాల్గొని విజయాన్ని ఘనంగా జరుపుకు న్నారు. ఈ ఏకగ్రీవ విజ యంలో ఎఎంసి వైస్ ఛైర్మన్ సంగ.నరసిం హులు కీలకపాత్ర పోషించినట్లు గ్రామ నాయకులు గుర్తుచేశారు. గ్రామ పెద్దల ఆశీర్వాదం, ప్రజల సంపూర్ణ మద్దతుతో పురుషోత్తం ఎంపిక కావడం గ్రామాభివృద్ధికి శుభ అభిప్రాయపడ్డారు. దాసరి.పురుషోత్తం మాట్లాడుతూ మంత్రి అడ్లూరి.లక్ష్మణ్ సహకారంతో గ్రామ అభివృద్ధే మా లక్ష్యంగా వనిచేస్తానని,శుభ్రత, రహదారులు,తాగునీటి సదుపాయాలు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా కృషి చేస్తాం.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టు కోవడం మా బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి అడ్లూరి.లక్ష్మణ్ ను దాసరి.పురు షోత్తం,నాయకులు మర్యాద పూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పురుషోత్తంకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

# మానసిక సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

ధర్మపురి డిసెంబర్ 09(వుదయం విలేకరి):మానసిక సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన నాగారం లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోనినాగారం గ్రామానికి చెందిన మేడిశెట్టి తిరుపతి (38),కూలీ పనులు చేస్తూ జీవనం సాగిం చేవాడు. గత ఐదు సంవత్సరా లుగా మానసిక వికారం కారణంగా తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొం టున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ముఖ్యంగా చలికాలం ప్రారంభమైనప్పుడు అతను అసహజంగా ప్రవర్తించడం, అరుస్తూ గ్రామంలో తిరగ డం వంటి లక్షణాలు తరచూ కనిపిం చేవి. ఇప్పటికే మూడు సార్లు ఆత్మహత్యాయత్నాలు చేసిన తిరుపతి, మంగళవారం కూడా ఇంటినుంచి బయటకు వెళ్లి నాగారం శివారులో ఉన్న డంపింగ్ యార్డ్ వద్ద నైలాన్ తాడుతోఇనుప పైప్‌కు ఉరివేసుకుని ప్రాణాలు తీర్చుకున్నాడు. తిరుపతి మానసిక స్థితి క్షీణించడంతో ఉరి వేసుకున్న ట్లు బంధువులు పేర్కొన్నారు. మృతు నికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు....హో రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని

## పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఎటువంటి సమస్యలు కలుగకూడదు

## పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్

పెద్దపల్లి, డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి) పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎన్నికల పరిశీలకులు అనుగు నరసింహారెడ్డి, డిసిపి రాంరెడ్డి లతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు మొదటి విడత గ్రామపంచాయితీ ఎన్నికలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కొరకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించాలని అన్నారు.



# బాలగౌడ్ నాయకత్వం లో ఏడవ వార్డు మెంబెర్ ఎం.లత ఏకగ్రీవం ఎన్నిక



ధర్మపురి నవంబర్ 09:(వృదయం విలేఖరి):ధర్మపురి మండల పరిధిలోని నేరెళ్ల గ్రామపంచాయతీలో జరిగిన తాజా ఎన్నికల్లో 7వ వార్డు సభ్యురాలిగా ఎం.లత బాల గౌడ్ నాయకత్వంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గ్రామస్థుల సంపూర్ణ మద్ద తుతో వచ్చిన ఈ నిర్ణయం గ్రామ

సర్పంచ్ అభ్యర్థి కాసారపు బాలగౌడ్ ఎం.లత ను శాలువా కప్పి ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా బాలగౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం మా ప్రధాన లక్ష్యం. నూతనంగా ఎన్నికైన లత నాయకత్వంలో వార్డు పురోగతికి దోహదం చేస్తుంది అని అన్నారు.బాలగౌడ్ ప్యానల్ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, యువతతో పాటు పలువురు గ్రామస్థులు హాజరై లత ను అభినందించారు. గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయా లనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. గ్రామంలో శాంతియుత వాతావ రణంలో జరిగిన ఈ ఏకగ్రీవ ఎన్నిక రాబోయే రోజుల్లో ప్రజాసేవ మరిం త బలపడుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించింది

# రెండు సంవత్సరాలు అయిన సందర్భంగా భీమా సఖి ఏజెంట్స్ మీటింగ్




గద్వాల డిసెంబర్ 09 (వృ దయం ప్రతినిధి) గద్వాల ఎల్ఐసి బ్రాంచ్ ఆఫీస్ నందు భీమా సఖి ఏజెంట్స్ మీటింగ్ సందర్భంగా ఎల్ఐసి ఆఫీస్ ఆవరణలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కులశేఖర్ మాట్లాడుతూ బీమా సఖి యోజన ప్రారంభించి ఈ రోజుకు ఒక సంవత్సరం అయినందున కేకు కట్ చేశారు. ఇందులో భాగంగా ఎల్ఐసి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బి రంగారావు మాట్లాడుతూ భీమా సఖి ఏజెంట్ స్కీమ్ ప్రారంభించిన రెండు సంవత్సరాలలోపు దేశవ్యాప్తంగా దాదాపు 3,00,000 మంది బీమా సఖి ఏజెంట్లను నియమించడం గొప్ప విజయం. భీమా సఖి స్కీమ్ ద్వారా మహిళలకు ఎల్ఐసీ ఏజెంట్ గా పనిచేసి అవకాశాన్నీ కల్పించడం, అందులోను పరిమితులకు లోబడి నెలకు కొంత పారితోషికాన్ని ఇవ్వడం వలన ఇది సాధ్యమైంది. దేశంలో మహిళలు ఎక్కువ మంది నిరుద్యోగులుగా ఉన్నారు. పదో తరగతి లేదా ఇంటర్మీడియట్ వరకు మాత్రమే చదువుకొని ఉద్యోగం లేనివారు మహిళలు ఇంకా ఎక్కువగా ఉన్నారు, పదో తరగతి చదివి గృహిణులుగా కొనసాగుతూ ఏదోఒక స్వతంత్ర వృత్తి చేస్తూ చురుకుగా ఉండాలని కోరుకునే వారు కూడా చాలా మంది ఉన్నారు. అందుచేత ఈ భీమా సఖి వారందరికీ ఒక సదవకాశంగా లభించింది.ఇన్సూరెన్స్ ను ప్రజలు ఇప్పటికి కూడా తమంతకు తామే కొనుకోవడం లేదు. ఎవరో ఒకరు ఇన్సూరెన్స్ ప్రాధాన్యత గురించి చెబితే తప్ప ముందుకు రారు. అందుచేత అలా చెప్పే క్రమంలో మహిళలు ఇన్సూరెన్స్ గురించి ప్రస్తావిస్తూ దాని ప్రాముఖ్యతను చెప్పడానికి ప్రయత్నం చేస్తే ఎక్కువ మంది కన్విన్స్ అయ్యే అవకాశం ఉంది. చురుకుగా పనిచేసే మహిళలు ఇన్సూరెన్స్ ఏజెంట్ గా మారితే పురుషుల కన్నా ఎక్కువ మంది సక్సెస్ అయినట్లు కూడా చరిత్ర చెబుతోంది. ఇక పాలసిదారుల ఆరోగ్య, ఆర్థిక విషయాలను అంచనా వేయడంలో పురుషుల కన్నా మహిళలు ఎక్కువ సఫలం అవుతారు. అంతే కాకుండా వివరాలు సేకరించడంలోనూ సేకరించిన వివరాలను ఆఫీస్‌కు సమర్పించడంలోనూ, ఆఫీస్ సిబ్బందితో నూతన వ్యాపారాన్ని కంప్లీట్ చేయించుకోవడంలోనూ మహిళలకి ప్రత్యేకత ఉన్నది. పైచదువులు చదవలేని, గృహిణిగా మారిన అనేక మంది మహిళలు ఈ భీమా సఖి ఏజెంట్లుగా మారితే వారికి వారి కుటుంబానికే కాకుండా సంస్థకు, దేశ ఆర్థిక ప్రగతికి ఉపయోగపడినవారవుతారు.మనం అందరం కూడా అలాంటి భీమా సఖి గా ఆసక్తిగా ముందుకు వచ్చిన మహిళలందరినీ బాగా ప్రోత్సహించాలి. క్రమం తప్పకుండా కావాల్సిన సహాయ సహకారాలను అందించాలి. మారుతున్న కాలమాన పరిస్థితుల్లో నూతన జనరేషన్ను ఆకట్టుకోవాలంటే మహిళా ఏజెంట్లు ఎల్ఐసీ ఆఫ్ ఇండియాకు ఎంతో అవసరం దీనిని గుర్తించడం మనందరి కర్తవ్యం. ఈ కార్యక్రమంలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కులశేఖర్, ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ బి రంగారావు, ఏబీఎన్ శ్రీనివాసులు, ఏవో దివాకర్, బీమా సఖి ఏజెంట్లు పాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్




మహబూబ్ నగర్ డిసెంబర్9 (వృదయం ప్రతినిధి) గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల నేపథ్యంలో మహబూబ్ నగర్ మండలం కు సంబంధించి మహబూబ్ నగర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రంలో పోలింగ్ సామాగ్రి పంపిణీకి చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం పర్యవేక్షించారు. డి.ఆర్. సి కేంద్రం లో పోలింగ్ సామాగ్రి సజావుగా పంపిణీకి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.ఎన్నికల సామగ్రి పంపిణీ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన కౌంటర్లు ఎన్నికల సామాగ్రి సరఫరా వ్యవస్థ, రిసెప్షన్ రూమ్ కార్యకలాపాలను పరిశీలించారు. సామగ్రి పంపిణీ సమయంలో ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన సామాగ్రి సమయానికి అందించేందుకు ప్రత్యేక డెస్కులు ఏర్పాటు చేయాలన్నారు. బృందాలు వచ్చిన క్రమానుసారం రిజిస్ట్రేషన్ నుంచి మెటీరియల్ పంపిణీ వరకూ మార్గదర్శకాలు పాటించాలన్నారు.ఎక్కడ ఆలసత్వం, అయోమయం తలెత్తకుండా తగిన సూచిక బోర్డులు, సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా భద్రత, పర్యవేక్షణ కు ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# వస్తున్న ఊరి సేవ కోసం

**సర్పంచ్ అభ్యర్థిగా మంజే లింగం బాల్ గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి**

**మరో 20 సంవత్సరాలు ఊరి కోసం రుణం తీర్చుకుంటా**

**టిఆర్ఎస్ పార్టీ నాయకుడు మాజీ సర్పంచ్ వంటేరు శ్రీనివాసరెడ్డి**

జగదేవపూర్, డిసెంబర్ 9 (వృదయం ప్రతినిధి)సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకుడు వంటేరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బలపరిచిన మంజే లింగం కు మద్దతుగా ముదిరాజ్ కుల సంఘాలు, గ్రామ పెద్దగా ప్రజలు పార్టీ కార్యకర్తలు యువకులు అందరూ కలసి ప్రచార పాదయాత్రలో మంగళవారం వాడ వాడల ఇంటింటికి తిరుగుతూ కారాచలనం చేస్తూ శ్రీనివాస్ రెడ్డి పలుకరిస్తూ.... ప్రచారాన్ని హెూరెత్తించారు. రాలిగా బయలుదేరి గాంధీ బొమ్మ వద్ద ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగాశ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 20 సంవత్సరాలుగా ఎంపీటీసీ, సర్పంచ్ గా దౌలాపూర్ గ్రామ ప్రజలు మూడు సార్లు నన్ను గెలిపించారు. ప్రజా సేవకుడిగా ఆదరించి నన్ను ఆశీర్వదించారు. గ్రామ ప్రజలందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్న నాకు అందరూ ఓట్లు వేసినందుకు మీ రుణం తీర్చుకుంటేనే ఉంటా మరో 20 సంవత్సరాలు మీకోసం పనిచేస్తానని అన్నారు. టీడీపీ ప్రభుత్వం ఉన్నపుడు కుళాయి నీరు లేక ప్రజలు నీళ్ల కోసం తిప్పలు పడుతున్నపుడు నా సొంత ఖర్చులతో బోర్లు వేసి నీటి సౌకర్యం అందించాను. ఊరి లో ఏ సమస్య వచ్చిన అందరికి అందుబాటులో ఉండి ప్రతి సమస్యను పరిష్కరించడానికి నేను ముందు నిలబడి చేసేవాడిని ఈరోజు కొంతమంది మాట్లాడుతూ విమర్శలు చేస్తూ శ్రీనివాస్ రెడ్డి ఏంచేశాడని అంటున్నారు... మరి ఏం చేశాడని ఊరి ప్రజలు ఆదరించి గెలిపించారు. బిఆర్ ఎస్ నాయకుడిగా మీ అన్న గా వచ్చాను ప్రజల చల్లని ఆశీర్వాదంతో భగవంతుడు ఆయురారోగ్యాలతో నన్ను బ్రతికించాడు ఇదిగో నేను బలపరిచిన ముదిరాజ్ బిడ్డ యువకుడు మంజె లింగం సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నాడు.... మంజె



నర్సమ్మ పెద్ద కుమారుడు డిగ్రీ ,పీజీ మంచి విద్యను అభ్యసించాడు ఊరి సేవకుడిగా గ్రామ అభివృద్ధి కోసం మార్గదర్శకంగా నిలబడి గ్రామంలో ప్రతి సమస్యలపై స్పందించి యువసేవకుడిగా ఊరును తీర్చిదిద్దడమే ఒక్క అవకాశము ప్రజలు ఇచ్చి అండగా నిలబడి మీ అమూల్యమైన ఓటును మంజే లింగం కు వేసి ప్రజలు గ్రామ అభివృద్ధికి సహకరించండి... అని జై కేసీఆర్ జై తెలంగాణ నినాదాలు చేశారు. ప్రయోజనాల కోసం ప్రతి రూపకంగా నిలుస్తాను... సర్పంచ్ అభ్యర్థి “బాల్” గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టండి అన్నారు. జై కేసీఆర్ జై తెలంగాణ.... ప్రచార కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, బోయిని పుల్లయ్య, మైసయ్య, నర్సింలు, రాజు, స్వామి, సిద్ధులు, బాలరాజు జయమ్మ, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత ఎన్నికలే ధ్యేయం॰ కట్టుదిట్టమైన భద్రతతో గద్వాల్ పోలీస్ సర్వ సిద్ధం

**ఎస్పీ టి.శ్రీనివాసరావు**



గద్వాల డిసెంబర్ 09 (వృదయం ప్రతినిధి)డిసెంబర్ 11వ తేదీన జరగనున్న మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ కార్యాలయం లోని గ్రీవెన్స్ హాల్ నందు అధికారులకు, సిబ్బందికి ఎన్నికల విధులపై సమగ్ర సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు పోలింగ్ బూతుల్లో భద్రత, రూట్ మొబైల్ టీంలు, రూట్ ఇన్చార్జులు, క్యూ.ఆర్.టీ, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అన్ని రకాల ప్రత్యేక బృందాలు చేపట్టాల్సిన పనులు, నివారించాల్సిన అంశాలను స్పష్టంగా వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలను కఠినంగా పర్యవేక్షించి వెంటనే చర్యలు తీసుకోవాలి. అభ్యర్థులు, ఏజెంట్లు, రాజకీయ కార్యకర్తల ఒత్తిడి లేదా ప్రలోభాలకు లోను కాకుండా పూర్తి నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి. పోలింగ్ స్టేషన్ల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, మద్యం/డబ్బు/ఉచితాలు పంపిణీ వంటి అక్రమాలపై నిఘా ఉంచాలి. ప్రతి ఓటరు స్వేచ్ఛగా, ఎలాంటి భయం లేకుండా ఓటు వేయగల వాతావరణాన్ని కల్పించాలి.చిన్న గొడవలనైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించి, శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూడాలి. అత్యవసర సమాచారం అందిన వెంటనే పై అధికారులను అప్రమత్తం చేస్తూ, సమన్వయాన్ని పటిష్టంగా కొనసాగించాలి.సోషల్ మీడియాలో వ్యాపించే పుకార్లు, తప్పుడు సమాచారాన్ని పర్యవేక్షించి అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఎన్నికల సమయంలో ఎటువంటి అక్రమాలు చోటు చేసుకోకుండా, ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేసి ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రజల భద్రతే మా ప్రధాన ధ్యేయం. శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలను కఠినంగా అణచివేస్తాం. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలి” అని సూచించారు. మొదటి విడత మొత్తం గ్రామ పంచాయతీల్లో 106లో14 ఏకగ్రీవం కాగా, 92 గ్రామపంచాయతీల్లో జరిగే స్థానాలలో 35 సమస్యాత్మక,56 సాధారణ, 109 పోలింగ్ లొకేషన్ లలో 839 పోలింగ్ స్టేషన్లను ఉండగా దీనికి గాను 28 రూట్ మొబైల్ పార్టీలు, 4 స్ట్రైకింగ్ ఫోర్స్, 2 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లు, క్యూ ఆర్.టి.లు 4, రూట్ ఇంచార్జ్ లు 13 గా సిబ్బందిని నియమించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అదనపు కె. శంకర్, డిఎస్పీ. వై మొగిలయ్య, అర్.ఐ వెంకటేశ్, గద్వాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు టంగుటూరి శ్రీను, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్ద తండాలో భార్య సర్పంచ్, భర్త ఉప సర్పంచ్

వరంగల్, డిసెంబర్ 09 (వృదయం జిల్లా ప్రతినిధి) : . వరంగల్ జిల్లా సంగె%శీ% మండలం పెద్ద తండా పంచాయతీలో భార్యభర్తల జంట ఏకగ్రీవంగా ప్రజాప్రతినిదులయ్యారు.ఎస్టీ మహిళా రిజర్వేషన్ల ఈ పంచాయతీలో సర్పంచ్ పదవికి గుగులోతు వినోద ఒక్కరే నామినేషన్ వేయడముతో ఏకగ్రీవం కాగా, వార్డుల్లో కూడా ఒక్కో నామినేషన్ మాత్రమే రావడముతో మొత్తం పంచాయితీ ఏకగ్రీవమై%శీ%ది.ఉపసర్పంచ్ గా వినోద భర్త గుగులోతు రవీందర్ నాయక్ సోమవారం ఏకగ్రీవంఅయ్యారు. వారు మాట్లాడుతూ ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పెద్ద తండా ను అన్ని రకాలుగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తో అభవృద్ధి చేస్తామని తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తామని వెల్లడించారు.



# కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్



మహబూబ్ నగర్ డిసెంబర్9 (వృదయం ప్రతినిధి) మహబూబ్ నగర్ జిల్లాలో 5 మండలాలలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుని సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదినికి తెలిపారు.జిల్లాలో మొదటి విడత గండీడ్,మహమ్మదా బాద్,నవాబ్ పేట,రాజా పూర్,మహబూబ్ నగర్ మండలాల్లో 129 జి.పి.లలో923 వార్డ్ లలో పోలింగ్ జరగనుందని తెలిపారు.పి.ఓ.,ఓ.పి.ఓ లకు శిక్షణ పూర్తి చేసినట్లు తెలిపారు.మూడవ విడత ర్యాండమైజేషన్ మంగళవారం పూర్తి చేసి పోలింగ్ సిబ్బంది ని మొదటి విడత ఎన్నికలు జరిగే పోలింగ్ కేంద్రాలకు కేటాయింపు చేయడం జరిగిందని తెలిపారు.మొదటి విడత క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లోమూడు లొకేషన్లలో 24 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్,31 లొకేషన్లలో 262 పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్ లను నియమించినట్లు,వీరికి శిక్షణ,ర్యాండమై జేషన్ పూర్తి చేసి కేటాయింపు చేసినట్లు తెలిపారు.స్టేజ్ 1 అధికారులకు,స్టేజ్ 2 అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారుఇందుకుగాను అవసరమైన ఎన్నికల సామాగ్రిని పంపిణీ కి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించామని, పోలింగ్ సిబ్బంది, పార్కింగ్, సిబ్బందికి భోజనం, వసతి సౌకర్యాలు అన్నిటిని ఏర్పాటు చేశామని తెలిపారు.పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని,పంచాయతీ కార్యదర్శులు పరిశీలించడం జరిగిందని తెలిపారు.ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని, ఎన్నికలను సవ్యంగా నిర్వహించేలా సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు.మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, గ్రామపంచాయతీ ఎన్నికల పరిశీలకులతో గ్రామపంచాయతీ ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్.పి. డి.జానకి మాట్లాడుతూ పోలింగ్ సజావుగా జరిగేందుకు అన్ని భద్రతా ఏర్పాట్లు చేశామని,క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో స్ట్రైకింగ్,ప్రత్యేక స్ట్రైకింగ్ పోర్స్ ఏర్పాటు చేశానని తెలిపారు.సాధారణ ఎన్నికల పరిశీలకురాలు శ్రీమతి కాత్యాయని దేవి, ఐ. ఏ.ఎస్ అధికారిణి మాట్లాడుతూ వెబ్ కాస్టింగ్ కు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని, తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ పోలింగ్ రోజున 9, 11,1 గంటకు పంపించే పోలింగ్ శాతాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఫార్మాట్ లలో సరైన సమయంలో పంపించేందుకు బృందాలను ఏర్పాటు చేసుకోవాలని ఫలితాలను ఎప్పటికప్పుడు టీ పోల్ లో ఏర్పాటు చేయాలని సూచించారు. అంతకుముందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుమిదిని మాట్లాడుతూ మొదటి విడత ఎన్నికల సందర్భంగా కలెక్టర్లు ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు మరోసారి సమీక్షించుకోవాలని, ఇందుకు అవసరమైన టీమ్స్, వారికి అందజేసే ఫారాలు,వెబ్ కాస్టింగ్, ప్రతి రెండు గంటలకు ఒకసారి ఇచ్చే పోలింగ్ శాతం, పోస్టల్ బ్యాలెట్, ఎన్నికల ప్రచారం ముగింపు, మద్యంపై నిషేధం, ఓటర్లు ఓటు వేసేందుకు 18 గుర్తింపు కార్డులలో ఏదో ఒక దాన్ని చూపించే విషయం అన్నింటిపై సమీక్షించారు .ఎన్నికల ఫలితాలను ఎప్పటికప్పుడు టి పోల్ లో ఉంచాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జడ్.పి.సి.ఈ.ఓ,ఇంచార్జి డి.పి.ఓ వెంకట రెడ్డి,ఆర్.డి.ఓ నవీన్,ఎస్.డి.సి రామి రెడ్డి,నోడల్ అధికారులు తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# పౌరులుగా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హైమావతి**

సిద్ధిపేట, 9 డిసెంబర్ (వృదయం ప్రతినిధి)ఈనెల 11వ తేదీన జిల్లాలోని గజ్వేల్, మర్కుక్, వర్గల్, జగదేవపూర్, ములుగు, దౌలతాబాద్ మరియు రాయపోల్ మండలాల పరిధిలోని గ్రామాలలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు సంబంధిత ఏడు మండలాలలోని గ్రామాల పరిధిలోగల ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కార్యాలయాలు, విద్యాసంస్థలకు ప్రభుత్వ సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కే.హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలలో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును అవకాశాన్ని ఆయా మండలాల్లోని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకొని 11వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు



నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో పాల్గొని తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.